
దాసరి నారాయణరావు
దాసరి నారాయణరావు
పెద్దిల్లు - చిన్నిల్లు
యం.కె. మావుళ్ళయ్య

నటవర్గం :

మోహన్‌బాబు - ప్రభ - దీప - అత్తిలి పాప - జ్యోతిలక్ష్మి

కె. వి. చలం - సురేంద్ర - జి. వి. జి. - బేబి తులసి - బేబి పద్మిని

మరియు

దాసరి నారాయణరావు

అతిధి నటుడు

మురళీమోహన్

నెగెటివ్ రైట్స్ కంట్రోల్లు పై :

కేశవరావు అండ్ కో..

విడుదల - ఆంధ్ర : లక్ష్మి ఫిలింస్
నైజాం : శ్రీ తారకరామ
సీడెడ్ : నవభారత్
సువర్ణా ఫిలింస్
కర్నాటక హక్కుదార్లు : శివరంజని ఫిలిమ్స్, బెంగుళూరు

.... పాటలు ....

పాట 1

రచన : దాసం గోపాలకృష్ణ

పాడినవారు : పి. సుశీల

అతడు : ఏమే నిన్ను నూ త్తంటే ఒక పాటొకటి
పాడించుకోవాలని పి త్తందే — పాడతావా–పాప

ఆమె : ఊఁ హూ హూ — సిగ్గేస్తది

అతడు : సిగ్గూలేదూ — ఎగ్గూలేదు పాడవేబాబు
పచ్చబొట్టు పొడిపించు బావ — ఓ బావ
పావల పరకిచ్చి పొడిపించు బావ
ఇరుగు పొరుగు చూడకుండ
అత్తమామ కానకుండా — బావ
పొడిపించుబావ ॥పచ్చబొట్టు॥

సింహాచలం కొండొకటి — కొండమీద గుడి ఒకటి
గుడిమీద బొమ్మొకటి — కూచున్న బొమ్మొకటి
నుంచున్న బొమ్మొకటి — వంగున్న బొమ్మొకటి
పడుకున్న బొమ్మొకటి—బొమ్మ పక్కైన బొమ్మొకటి
నా చేతిమీద సొంపుగ పొడిపించు బావ
॥పచ్చబొట్టు॥

ఆమె : యమునా నది ఏటిగట్టు — గట్టుమీద పొన్నచెట్టో

అతడు : అబ్బా సంపుతున్నావే మావ్వు
యమునా నది ఏటిగట్టు — గట్టుమీద పొన్నచెట్టు
చెట్టుమీద గోపాలుడు — చెట్టుకింద గోపికలు
జలకాలాడే గోపికలు — మొగ్గలాంటి గోపికలు
సిగ్గుపడే గోపికలు — దణ్ణాలెట్టిన గోపికలు
నా దండమీద కందకుండ పొడిపించు బావ
॥పచ్చబొట్టు॥

అతడు : ఏమే నిన్ను నూ త్తంటే పాటొకటి
పాడించుకోవాలని పి త్తందే పాడతావా–పాప

ఆమె : ఊఁ హూ హూ హూ సిగ్గేస్తంది

అతడు : సిగ్గూలేదు ఎగ్గూలేదు పాడవేబాబూ

ఆమె : పచ్చబొట్టు పొడిపించు బావ — ఓ బావ
పావల పరకిచ్చి పొడిపించుబావ
ఇరుగు పొరుగు చూడకుండ
అత్తమామ కానకుండ — బావో
పొడిపించు బావ ॥పచ్చబొట్టు॥
సింహాచలం కొండొకటి — కొండమీద గుడి ఒకటి

గుడిమీద బొమ్మొకటి – కూడున్న బొమ్మొకటి
బొమ్మ ప్రక్కన బొమ్మొకటి

పాట 2 రచన : ఆత్రేయ

పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి

సోంవారం సోగ్గాడా
మంగళారం మొనగాడా
ఆరువారాలు అలసిపోయి
ఆదివారం కోరివచ్చావా – ఓ రాత్రిగాడా
ఆదివారం సెలవు రోజురా

బట్టలకొట్టు మూశారు – నగలకొట్టు మూశారు
సైనాబజారు మూశారు–మందులంగడి మూశారు
ఆదివారం కోరివచ్చావా – ఓ రాత్రిగాడా
ఆదివారం సెలవు రోజురా ॥సోంవారం॥

ఒంటిదాన్ని అన్నావు – ఇంటి నెంబరు అడిగావు
నను ఇంటిదాన్ని చేస్తావని–ఎంతో నీపై ఆశపడి
తాళిబొట్టూ వెయ్యమన్నా–మొగాడ్ని ఉండమన్నా
నువ్వరాత్రి నవ్వులాట అయ్యాక
ఆదివారం కోరివచ్చావా – ఓ రాత్రిగాడా
ఆదివారం సెలవు రోజురా ॥సోంవారం॥

చలువ దుప్పటి వేశాను – జాజిపుష్పాలు పరిచాను
ఆవుపాలు కాశాను – బాదంపప్పు కలిపాను
అయ్యవార్ని లగ్నమడిగి–అన్నీ సిద్ధం చేసుకుంటే
పూలువాడి పాలు ఆరిపోయాక
ఆదివారం కోరి వచ్చావా – ఓ రాత్రిగాడా
ఆదివారం సెలవు రోజురా ॥సోంవారం॥

పాట 3 రచన : దాసం గోపాలకృష్ణ

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

స్వర్గమనేది పైన ఎక్కడో లేదురా
ఎర్రోళ్ళు తెలియక ఎతుకుతున్నార్రా
అంతా ఇక్కడే – ఈ సేతుల్లోనే ఉందిరా నన్నాసి
పెట్టరా పెద్దిల్లు చిన్నిల్లు సోదరా
అప్పుడే ఎడాపెడా ఛాన్సురా
ఎత్తరా లోకాన్ని మీదికి
దించరా స్వర్గాన్ని కిందికి
కిందో ఇల్లు – పైనో ఇల్లు
పైనుంచి కిందకి, కిందనుంచి పైకి
ఎక్కుతూ దిగుతూ హాయిగా వున్నాను
ఏడుకొండలవాడు

నెత్తిమీద ఒకరు – తొడమీద ఒకరు
పైనుంచి కిందకి కిందనుంచి పైకి
చూస్తూ నవ్వుతూ హాయిగా వున్నాడు శంకరుడు
అటు యిల్లు – యిటు యిల్లు
ఎటుచూసిన ఇల్లాళ్ళు
యింటి నుంచి యింటికి – మారి మారి కోరి కోరి
హాయిగా వున్నాడు శ్రీకృష్ణుడు
అందుకే మనం – మనమంటే మనమే
ఏక్ దో – వన్–టూ – ఒకటి–రెండు
పిట్టి – పిట్టి ॥పెట్టరా॥

ఒకే ఇల్లు ఒకే పెళ్ళి అన్నాడు శ్రీరాముడు
కడకేమయ్యాడు – అడవుల పాలయ్యాడు
ఒకే మాట ఒకే మనువు అన్నాడు హరిశ్చంద్రుడూ
ఏమయనే వయ్యాడు ? – ఆలిని అమ్మేశాడు
చివరికి కాటికే కాపరయ్యాడూ
అందుకే మనం – మనమంటే మనమే
ఏక్–దో – వన్–టూ – ఒకటి–రెండు
పిట్టి – పిట్టి ॥పెట్టరా॥

పాట 4

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఎస్. జానకి

వన్ – టూ – ఢూ ఢూ
త్రీ – ఫోర్ – లిటిల్ మోర్
ఫైవ్ సిక్స్ – ఫిక్స్ ఫిక్స్
సెవెన్ ఎయిట్ – దట్స్ రైట్
ఆరోగ్యమే మహాభాగ్యం ఛఛఛ
అందరికీ అది సౌభాగ్యం ఛఛఛ
రానంటే ఛఛఛ–వద్దంటే ఛఛఛ–వదిలేస్తే ఛఛఛ
నో–నో – వదిలేస్తే నా దౌర్భాగ్యం ॥ఆరోగ్యమే॥
శతకోటి మన్మథాకారా
జితచంద్ర సుందరాకారా
సిరిమల్లెకన్న సుకుమారా
కౌగింట చేర మనసారా
యిటు రార యిటు రార
హాఁ మిస్టర్ వెంకట్రామయ్య అటుకాదు – యిటు
నీ యింటి వంటదార నిముచేర మనసారా
పొరుగింటి పుల్లకూర రుచియూ
కమాన్ ఫేంట్ది ఐటం

ఎ తుడింపు – ఎ తుడింపు
వన్–చప్పట టూ–చప్పట త్రీ–చప్పట
ఫోర్–చప్పట వన్ టూ త్రీ ఫోర్ ఫైవ్ సిక్స్
సెవెన్ ఎయిట్

ఆ లాల లలలా
పదాలి చేపల్లె తమరు
తేలాలి పడవల్లె తమరు
చేతు ఊపుతూ – కాళ్ళు కొడుతూ
ఇలాగే ఇలాగే పదాలి తమరు
స్విమ్ లైక్ ఎ ఫిష్
ఫ్లోట్ లైక్ ఎ బోట్
కమాన్ ముందుకి ఆ ఆ
ఓ మిస్టర్ వెంకట్రామయ్యా ఎక్కడ
ఆరోగ్యమే మహాభాగ్యం
అందరికీ అది సౌభాగ్యం
హెల్త్ ఈజ్ వెల్త్
వెల్త్ ఈజ్ లైఫ్
లైఫ్ ఈజ్ వైఫ్
అతను : వైఫ్ ....

పాట 5 రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఒక అబ్బాయి ఒక అమ్మాయి
ఉంటేనే ప్రేమకథా – ఒకటైతే సుఖాంతం
విడిపోతే విషాదాంతం – తొలిచూపులో చూపులో
రాపిడి పుడుతుంది – మలి చూపులో ఎదమాటలో
అలజడి పెరుగుతుంది – నిద్దుర పగవుతుంది
కోరిక తెగబడుతుంది
ఇద్దరు కలిసేదాకా హా – హా
ఎండైన, వానైన పూలైన, ముళ్ళైన
అంతా ఒకలాగుంటుంది ॥ఒక అబ్బాయి॥
ఏ తోటనో ఏ బాటనో – కలయిక అవుతాయి
బులపాటమూ మొగమాటమూ
తికమకపెడతాయి
మనసులు తడి అవుతాయి
పెదవులు పొడి అవుతాయి
ఇద్దరి అవస్థచూసీ
ఈచేయి ఆచేయి ఈ ఒళ్ళు ఆ ఒళ్ళు
ఒకటై తీపిస్తూ చెబుతాయి ॥ఒక అబ్బాయి॥

— సాంకేతిక వర్గం —

పాటలు	ఆత్రేయ, డా॥ సి. నారాయణరెడ్డి, దాసం గోపాలకృష్ణ	పబ్లిసిటి	ఈశ్వర్
ప్లేబాక్	పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకి, ఎల్. ఆర్. ఈశ్వరి	ప్రెస్ పబ్లిసిటి	శ్రీనివాస్
రికార్డ్స్	యస్. ఇ. ఎ.	ప్రింటింగ్-ప్రాసెసింగ్	ప్రసాద్ కలర్ లాబొరేటరీ
రికార్డింగ్, రీ-రికార్డింగ్	స్వామినాథన్ (విజయాగార్డెన్స్)	అవుట్‌డోర్ యూనిట్	దే వర్ ఫిలింస్ అవుట్‌డోర్ యూనిట్
మేకప్	యస్. పి. రాజశేఖర్	ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్	కె. బోసుబాబు, ఎ. పి. స్వామి
స్టిల్స్	మోహన్‌జి - జగన్	కో-డైరెక్టర్	యస్. ఆర్. రేలంగి
కాస్ట్యూమ్స్	ఎ. రాజు	అసోసియేట్ డైరెక్టర్	నందం హరిశ్చంద్రరావు
నృత్యాలు	తార	ఆఫీస్ ఇన్‌ఛార్జ్	యస్, బి. వీరాస్వామి
ఆర్టు	భాస్కరరాజు	నిర్వహణ	యస్. అన్నారావు
ఎడిటింగ్	కె. బాలు		

నిర్మాత :
యం. కె. మావుళ్ళయ్య

కథ, స్క్రీన్‌ప్లే, మాటలు-దర్శకత్వం :
దాసరి నారాయణరావు

డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ
కె. యస్. మణి


దాసరి నారాయణరావు
దాసరి నారాయణరావు సమర్పించు
శ్రీ లక్ష్మీ నరసింహ ఇంటర్నేషనల్
పెద్దిల్లు - చిన్నిల్లు
ఈస్ట్మన్ కలర్
నిర్మాత
యం.కె. మావుళ్ళయ్య
సంగీతం: సత్యం
ఫోటోగ్రఫీ: కె.యస్. మణి